<u>**One week Special Camp at Rajeev Colony**</u>

## ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల శ్రమదానం



విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధి లోని రాజీవ్ నగర్‌కాలనీ, నేలవరం తాండాలో ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు బ్రహ్మానందయ్య, మీనాక్షిదేవిలు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఐదో విభాగం సందర్భంగా తాము ఈ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. తాము దత్తత తీసుకున్న గ్రామాల్లో మొక్కల పెంపకం, స్వచ్ఛభారత్, స్వచ్ఛతే సేవ, ప్రభుత్వం పథకాలపై అవగాహన, ఇంటింటా సర్వే తదితర అంశాలపై గ్రామీణులకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజీవ్‌నగర్ కాలనీలో ట్రిపుల్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ప్రోగ్రాం



సాంస్కృతిక కార్యక్రమాల్లో రాజీవ్‌కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

**వేంపల్లె, జనవరి 07, ప్రభాతవార్త :**

స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో గత మూడు రోజుల నుంచి ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం పదో విభాగం అధికారి డాక్టర్ ఎం.ఎస్.బ్రహ్మానందయ్య ఆధ్వర్యంలో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే రాజీవ్‌నగర్ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా పెరుగుతున్న తుమ్మచెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి చెత్తా, చెదారాన్ని శుభ్రం చేసి వాలంటీర్లు, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్థులు శుభ్రం చేసిన రోడ్లను చూసి కార్యక్రమ అధికారులను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్వచ్ఛత, పరిశుభ్రతపై ర్యాలీ చేశారు. పాఠశాలలో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయుడు సంగమేశ్వర్‌రెడ్డి, దస్తగిరి, మాజీ వార్డుమెంబర్ మోహన్, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

వేంపల్లె, జనవరి 5: పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ట్రిపుల్ ఐటీ అధికారి జాతీయ సేవాపతకం పదో భాగం కార్యక్రమాధికారి డాక్టర్ ఎంఎస్ బ్రహ్మానందయ్య అన్నారు. శనివారం వేంపల్లె మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ సంచాలకులు అనుమతి మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌నగర్ కాలనీలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వారం రోజుల పాటు జరిగే కార్యక్రమ వివరాలను అధికారి తెలియజేశారు. స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం, ఆరోగ్యం, పరిశుభ్రత, విద్య, సామాజిక విజ్ఞానం గురించి ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను విద్యార్థులు తొలగించారు. అనంతరం స్వచ్ఛతా పరిశుభ్రతపై ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో డాక్టర్ బ్రహ్మానందయ్య, హెడ్‌మాస్టర్ ఉషారాణి అధ్యాపకులు సంగమేశ్వరరెడ్డి, దస్తగిరి, గోవర్ధన్, వృద్ధాశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వేంపల్లె రాజీవ్‌నగర్ కాలనీలో పాఠశాల ఆవరణను శుభ్రపరుస్తున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు



ఆరోగ్యసూత్రలను వివరిస్తున్న జడ్పీటీసీసభ్యుడు ప్రభాకర్‌రెడ్డి



వేంపల్లె, రాజీవ్‌నగర్ కాలనీలో ర్యాలీలో పాల్గొన్న హెచ్‌ఎం ఉషారాణి, ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

**వేంపల్లె :** ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు సమాజాభివృద్ధికి తోడ్పాటునందించాలని వేంపల్లె రాజీవ్‌నగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి పేర్కొన్నారు. రాజీవ్‌నగర్ కాలనీలో జాతీయసేవా పథకం పదో విభాగం, నేలవరంతండాలో ఎన్‌ఎస్‌ఎస్ మూడో విభాగం, కుమ్మరాంపల్లెలో ఎన్‌ఎస్‌ఎస్ ఐదో విభాగం నేతృత్వంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ ఎం.ఎన్.బ్రహ్మానందయ్య, మీనాక్షిదేవి, డాక్టర్ కొండారెడ్డి, ఎస్ఎఫ్‌యూ సామాజిక మాధ్యమాల రాష్ట్ర కన్వీనరు నర్రెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.

**వేంపల్లె :** ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాములూరు, అయ్యవారిపల్లెల్లో ఆదివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు.